విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 14, నవంబర్ 2024

గ్రామ సచివాలయాల వద్ద ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర – నందికొట్కూరు : గ్రామాలలో ఉన్నటువంటి పేదలకు ఇంటి నిర్మాణం కోసం మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18న వ్యక్తిగత అర్జీల సమర్పణ గ్రామ సచివాలయాల వద్ద జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు రఘురాంమూర్తి శ్రీనివాసులు రజితమ్మ తెలిపారు. బుధవారం పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మహానంది తాలూకా కార్యదర్శి దినేష్,ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పటాన్,మౌలాలి, వి.కృష్ణ ,డి.మున్నా, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో విజయం సాధించిన శాంతినికేతన్ విద్యార్థులు

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నంద్యాల పట్టణం క్రాంతినగర్ లోని శ్రీ శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు ఐఐటి ఒలింపియాడ్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో విజయం సాధించారు. అభ్యాస్ అకాడమీ వారు నిర్వహించిన ఐఐటి ఒలింపియాడ్ పరీక్షలో శ్రీ శాంతినికేతన్ పాఠశాల విద్యా ర్థులు రాష్ట్రస్థాయిలో విజయం సాధించారు. 8వ తరగతి విద్యార్థి లోకేష్ రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంక్,7వ తరగతి విద్యార్థి సంతోష్ రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్, 6వ తరగతి విద్యార్థి పూర్ణచంద్ర రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంక్ సాధించారు.వీరికి పాఠశాల చైర్మన్ సుధాకర్ మెమెంటో ప్రధానం చేసి అభినందించారు. చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ మా విద్యార్థులు సాధించిన ఈ విజయం మాకు గర్వకారణమని,విద్యార్థుల ప్రతిభకు ఈవిజయం తార్కాణమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఐఐటీ ఇంచార్జి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాడి గేదెను ఢీకొని కారు బోల్తా

విశాలాంధ్ర – చాగలమర్రి : చాగలమర్రి పట్టణం గుండా సాగే 40 వ జాతీయ రహదారి బైపాస్ పై గేదెను ఢీ కొని కారు బోల్తా పడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. డోన్‌కు చెందిన వెంకటేశ్వర్లు తమ కుటుంబసభ్యులతో పుత్తూరుకు హెూండా కారులో వెలుతుండగా బైపాస్ రహదారిపై ఒక్కసారిగా గేదె రహదారిపై రావడంతో కారు గేదెను ఢీ కొంది. గేదె అక్కడి కక్కడే మృతి చెందగా కారు సుమారు వంద మీటర్ల దూరంలో గుంతలోకి పడిపోయింది. కారు బెలూన్స్ ఓపన్ కావడంతో పెనుప్రమాదం తప్పింది. ప్రమాదంలో గాయపడిన నూతన వధువరులు లీలాకృష్ణ,కవితలతోపాటు వరుడి తల్లి ముని లక్ష్మిలు గాయపడ్డారు. గాయపడిన వారిని టోల్ ప్లాజా అంబులెన్సు లో స్థానిక కేరళ వైద్యశాల కు తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రమేష్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

సిమెంట్ పైపులను సరి చేయండి

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో డ్రైనేజ్ కాలువపై ఏర్పాటు చేసిన సిమెంట్ పైపులతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామంలోని పారిశుధ్యం,వర్షం నీరు దిగువకు వెళ్లేందుకు సీసీ రోడ్డు మధ్యలో అధికారులు రెండు పెద్ద సిమెంట్ పైపులను ఏర్పాటు చేశారు. కాలనిలోకి నడిచి వెళ్లే వారికి ఇబ్బంది లేకున్నా ద్విచక్ర వాహనదారులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సీసీ రోడ్డుకు సమాంతరంగా సిమెంట్ పైపులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

కార్తీక పౌర్ణమికి ఏర్పాట్లు

విశాలాంధ్ర – మహానంది : కార్తీక పౌర్ణమి సందర్భంగా మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులకోసం ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఈఓ శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ సెక్షన్ అధికారి సుబ్బారెడ్డి, ఏఈ శ్రీనివాసులు, మనోజ్‌ల ఆధ్వర్యంలో జ్వాలాతోరణం వెలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

మోటార్ సైకిల్ దొంగ అరెస్టు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డతో పాటు పలు ప్రాంతాలలో జరిగిన వివిధ బైక్ దొంగతనాల కేసులో నిందితుడు శెట్టి లక్ష్మీ కుమార్ అనే వ్యక్తిని అరెస్టు చేసి 7.70 లక్షల విలువచేసే 8 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆళ్లగడ్డ డి.ఎస్పీ రవికుమార్ తెలిపారు. ఆళ్లగడ్డ అర్బన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ పలు మోటార్ సైకిల్ల చోరీ కేసులలో లక్ష్మీ కుమార్ నిందితుడు అన్నారు. ముద్దాయిని కోర్టులో హాజరపరిచి రిమాండ్‌కు పంపుతున్నట్లు డి.ఎస్.పి రవికుమార్ తెలిపారు. ఈ కేసులో చక్కని ప్రతిభ చూపి నిందితులను పట్టుకునేందుకు కృషిచేసిన పట్టణ ఎస్ఐ నగిన, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుల్స్ సుబ్బరాజు, మహమ్మద్ రఫీ , కాసిం పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. ప్రజలు తమ మోటార్ సైకిల్ లను పార్కింగ్ చేసినప్పుడు జాగ్రత్తలు వహించాలని, డైనమిక్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో టౌన్ సిఐ చిరంజీవి, ఎస్ఐ షేక్ నగీనా పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిని నియమించండి

విశాలాంధ్ర – శిరివెళ్ల : మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామపం చాయతీకి పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శిని నియమించాలని ఇఓ పి ఆర్ డి శర్మ ఎంపీడీవో శివమల్లేశ్వ రప్పను కోరారు.45 రోజులుగా కామినేని పల్లె గ్రామానికి పంచాయతీ కార్యదర్శి లేకపోవడం పట్ల గ్రామంలో శానిటేషన్ పారిశుధ్య పనుల నిర్వహణకు ప్రతిబంధకంగా మారిందని ఈఓపిఆర్డి శర్మ తెలియజేశారు.

ఉరి వేసుకుని అవివాహిత మృతి

విశాలాంధ్ర – వెలుగోడు : పట్టణానికి చెందిన అవివాహిత జిల్లెల పుష్ప (19) ఉరి వేసుకుని మృతి చెందినట్టు వెలుగోడు ఎస్ఐ విష్ణు నారాయణ తెలిపారు. పట్టణంలో ఎస్సీ కాలనీకి చెందిన లేట్ నరసింహులు, జ్యోతి దంపతుల కుమార్తె జిల్లెల పుష్ప, తల్లి జ్యోతి బుధవారం బంధువుల ఇంటికి వెళ్లగా ఇంట్లో ఎవరు లేని కారణంగా ఉరి వేసుకొని జిల్లెల పుష్ప (19) మృతి చెందినదని తల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గ్రామాలలో సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-డోన్ : గ్రామీణ ప్రాంతాలలో స్థానిక సమస్యలను పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు అన్నారు. మండలంలోని తాడూరు గ్రామంలో మంగళవారం రాత్రి సీపీఐ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి మాధవయ్య అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు హాజరయ్యారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి కె.రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలను మౌలిక వసతి సదుపాయాలు లేక గ్రామీణ ప్రాంతాల్లోనే సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు,వీధి దీపాలు లేక గాఢాంధకారంగా గ్రామాలు ఉన్నాయన్నారు. గ్రామానికి స్మశానం వాటిక దారి తక్షణమే వేయాలని వారన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ గ్రామీణ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించాలన్నారు.రైతులు,కూలీలు ఇప్పటికే పనులు లేక సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని, గుంటూరు,హైదరాబాదు, బొంబాయి,బెంగళూరు వంటి మహా నగరాలకు వలస వెళుతున్నారన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తక్షణమే వలస కూలీలను ఆదుకోవాలన్నారు. ఈసమావేశంలో మండల కార్యదర్శి బి.నారాయణ,రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్,లింగమయ్య,మల్లయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

విశాలాంధ్ర – పాణ్యం : మండల పరిధిలోగల మద్దూరు గ్రామంలో మండల పరషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ రాజకుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందని గ్రామంలో ఇంటింటికి తిరిగి బడి ఈడు పిల్లలను గుర్తించి నమోదు చేయించాలని కలెక్టర్ ప్రధానోపాధ్యాయులు,టీచర్లను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తూ కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల మైదానం, తరగతి గదులు, చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మన బడి మన భవిష్యత్తు కింద చేపట్టిన పాఠశాల భవన నిర్మాణాల పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలకు హాజరైన విద్యార్థుల సంఖ్య, పాఠ్య పుస్తకాలు, మరుగుదొడ్ల నిర్వహణ, త్రాగునీటి వసతి తదితర మౌలిక సదుపాయాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.

అడవిలా జగనన్న లేఔట్లు

- ఏపుగా పెరిగిన కంప చెట్లు
- ఇళ్ల స్థలాల పక్కనే శ్మశాన వాటిక
- ఆగిన గృహ నిర్మాణాలు
- అధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర – చాగలమర్రి : మండల కేంద్రంలోని గుంతపాలెం వీది సమీపంలో ఉన్న జగనన్న కాలనీ కంప చెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి చిన్నపాటి ఆడవిని తలపిస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలో గుంతపాలెం రహదారిలో జగనన్న కాలనీ ఏర్పాటు చేశారు. 194 మంది లబ్ది దారులకు గృహాలు ఇచ్చారు. కానీ ప్రారంభించే సమయంలో రహదారులు, విద్యుత్ స్తంభాలు లబ్దిదారుల గృహాలకు ప్లాట్లు చూపించి వదిలేశారు. ఆరుగురు మాత్రమే భవనాలు పూర్తి చేశారు.122 మంది బేస్మెంట్లు వేసి వదిలేశారు. 54 మంది లబ్దిదారులు గృహాల పనులు చేపట్టలేదు. 12 మంది లబ్దిదారుల గృహాలు వివిధ దశల్లో ఉన్నాయి. సుమారు 10 మంది పైగా లబ్దిదారులు ఇళ్లు నిర్మించుకోకుండానే స్థలాలను అమ్ముకున్నట్లు సమాచారం. జగనన్న కాలనీ ముళ్ల పొదలతో నిండి పోయింది. వర్షం పడితే కాలనీలో రహదారులు బురదగుంటలుగా మారుతున్నాయి. కాలనీ సమీపంలోనే శ్మశాన వాటిక ఉంది. గ్రామంలోని చెత్తాచెదారం ట్రాక్టర్లతో తీసుకెళ్లి జగనన్న లేఔట్ల మధ్యలో పడేశారు. చెత్తాచెదారానికి నిప్పు పెట్టడంతో పొగ నిండుకుంటుంది.గృహాలు నిర్మించుకోకపోవడంతో కాలనీలో ముళ్లకంపలు పెరిగాయి. నివాస యోగ్యం కానిచోట్ల ఇళ్ల పట్టాలు,పక్కా గృహాలు పంపిణీ చేయడం వల్ల ఈ దుస్థితి నెలకొందని పలువురుఅభిప్రాయపడుతున్నారు.గత ప్రభుత్వం లబ్దిదారుల బాగోగుల గురించి పట్టించు కోలేదన్న విమర్శలు ఉన్నాయి.ఉన్నతాధికారులు స్పందించి జగనన్న లేఔట్ పరిశీలిస్తే సమస్యలు వెలుగు చూస్తాయి.

ఏఐటియుసిలో చేరిన శానిటేషన్ వర్కర్స్

విశాలాంధ్ర-డోన్ : డోన్ ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ అందరూ తిరిగి ఏఐటియుసిలో బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో చేరినట్లు,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, ఏఐటియుసి డోన్ నియోజకవర్గం కార్యదర్శి జి.అబ్బాస్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఏఐటియుసి అనుబంధ మెడికల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గత అనేక సంవత్సరాల నుండి వర్కర్స్ అందర్నీ రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలని, పని ఒత్తిడి,పని గంటలు తగ్గించాలని ఏఐటీయూసీ పోరాటం చేస్తోందన్నారు.ప్రతినెల 1వ తేదీనే వేతనాలు ఇవ్వాలని అనేక డిమాండ్స్ తో అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి 3000 వేల రూపాయలు ఉన్న వేతనాన్ని 12,500 కు పోరాటాల ద్వారా పెంచించడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్లకు ఏ విధంగా అయితే వేతనాలు ఇస్తున్నారో అదేవిధంగా మెడికల్ శానిటేషన్ వర్కర్స్ కూడా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి లో తిరిగి చేరిన శానిటేషన్ వర్కర్లు ప్రసాదు, మౌలాలి, సారంబి, రాజ్యలక్ష్మి అపర్ణ సారాంబి కాంతమ్మ లు చేరినట్లు తెలిపారు.

నిరక్షరాసులను గుర్తించి చదువు నేర్పించాలి

విశాలాంధ్ర – మిడుతూరు : గ్రామీణ ప్రాంతాలలో పొదుపు సంఘాలలోని మహిళలలో ఎవరైనా నిరక్ష రాసులు ఉంటే వారిని గుర్తించి వారికి చదువు నేర్పించాలని ఎంపీడీవో దశరథ రామయ్య తెలిపారు.బుధవారం మండల కేంద్రమైన మిడుతూరులోని స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఉల్లాస్ వయోజన విద్యా వాలంటీర్స్‌కు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వయోజన విద్యా సూపర్వైజర్ నెమలయ్య శిక్షణలో సలహాలు సూచనలు తెలిపారు.అనంతరం ఏపీఎం సుబ్బ య్య మాట్లాడుతూ అన్ని దానాలలో విద్యాదానం చాలా గొప్పది అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ రమణ,ఐసిడిఎస్ సూపర్వైజర్ వేమారెడ్డి రేణుక దేవి సిసిఎస్ పాల్గొన్నారు.

వంద శాతం అక్షరాస్యత సాధించాలి

విశాలాంధ్ర – జూపాడుబంగ్లా : మహిళలు వంద శాతం అక్షరాస్యత సాధించాలని ఎంపీడీఓ గోపికృష్ణ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ ప్రోగ్రాంలో భాగంగా వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపికృష్ణ మాట్లాడుతూ సెర్ప్ వయోజన విద్య ఆధ్వర్యంలో అక్షరాస్యత కార్యక్రమం మొదలవుతుందని ఆయన అన్నారు. గ్రామాలలో15 నుండి 50 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు చెప్పేందుకు పదిమందికి ఒక వాలంటీర్ ను నియమించడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రతాప్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాలంటీర్ మహిళలకు అర్థమయ్యే విధంగా బోధించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపిఎం అంబమ్మ, ఎంఈఓ శ్రీనివాసులు,ఐసిడిఎస్ సూపర్వైజర్ పావని, వెలుగు సీసీలు గాంధీ,డేపాల్, తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు. బుధవారం కార్యాలయంలో మాట్లాడుతూ ఆళ్లగడ్డ మండలంలోని మైనర్ ఇరిగేషన్, కెసీ కెనాల్, తెలుగు గంగ ఆయకట్టు కింద మొత్తం 14 సాగునీటి సంఘాలు ఉన్నాయన్నారు. అలాగే 116 టి.సీలు గుర్తించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ అనుమతితో త్వరలోనే ఫైనల్ పబ్లికేషన్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాలను కూడా గుర్తించడం జరిగిందన్నారు. మైనర్ ఇరిగేషన్, తెలుగు గంగ, కేసీ కెనాల్ ఆయకట్టు కింద 11,754, పురుష ఓటర్లు , 4620 మహిళా ఓటర్లు ఉన్నారన్నారు. మైనర్ ఇరిగేషన్ కింద 1120 ఓటర్లు, 459 మహిళా ఓటర్లు ఉన్నారన్నారు. కేసీ కెనాల్ సంబంధించి 5948 పురుషులు, 2452 మహిళా ఓటర్లు ఉన్నారని, అలాగే తెలుగు ఆయకట్టు కింద 4686 పురుష ఓటర్లు, 1709 మహిళా ఓటర్ల తో కూడిన జాబితాను విడుదల చేయడం జరిగిందని తహసిల్దార్ జ్యోతి రత్న కుమారి వివరించారు.

నేడు పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

విశాలాంధ్ర – చాగలమర్రి : గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఈనెల 14 న మండల పరిషత్ సమావేశ భవనంలో ఒక్కరోజు శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ గ్రామ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ తరగతులకు మండల స్థాయి అధికారులైన పంచాయతీ రాజ్ ఏ ఈ, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ, ఉపాధి పథకం ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రతి గ్రామ ఐక్య సంఘం నుండి ఒక అధ్యక్షులు, డిజిటల్ అసిస్టెంట్లు హాజరు కావాలన్నారు. శిక్షణ తరగతికి వచ్చేవారు తప్పకుండా వారి ఆధార్ కార్డు, దానికి లింకు అయిన ఫోన్ నెంబర్ ను తీసుకురావాలని ఆయన తెలిపారు.

గవర్నర్‌ను కలిసిన మంత్రి

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : ఏపీ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను ఏపీ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ రాజ్ భవన్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిస్థితులు, మైనార్టీలకు చేయాల్సిన సంక్షేమ,అభివృద్ధి, మైనార్టీల అభ్యున్నతికి ఒక మైనార్టీ శాఖ మంత్రిగా తాను చేయబోయే సంక్షేమ పథకాలపై మైనార్టీ శాఖ మంత్రిగా, అలాగే న్యాయశాఖ మంత్రిగా గవర్నర్ ను కలిసినట్లు తెలిసింది.

ఆయిల్ పంట రైతులకు ఎంతో లాభాదాయకం

విశాలాంధ్ర – పాములపాడు : ఆయిల్ పంట రైతులకు ఎంతో లాభదాయకమని జిల్లా ఉద్యాన శాఖ అధికారి యు.నాగరాజ్ తెలిపారు. బుధవారం ఎర్రగుడూరు గ్రామంలో ఉద్యాన శాఖ,పతాంజలి కంపెనీ వారు సంయుక్తంగా ఆత్మకూరు డివిజన్ శాఖ అధికారి చందన ఆధ్వర్యంలో ఆయిల్ పంటపైన రైతు అవగాహన సదస్సును నిర్వహించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారులు నాగరాజు, పతాంజలి కంపెనీ జనరల్ మేనేజర్ వెంకటరమణ, ఆత్మకూర్ డివిజన్ వ్యవసాయ శాఖ ఏడిఏ ఆంజనేయులు,నంద్యాల సెరికల్చర్ డిడి పరమేశ్వరి పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పంట రైతులకి ఎంతో లాభదాయకమని, ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ మొక్కలకు సబ్సిడీని కల్పించామని, నీటి వసతి ఉన్న రైతులు తప్పక అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు తెలిపారు.పతాంజలి కంపెనీ ద్వారా మొక్కలని రైతులకు ఉచితంగా అందజేసున్నామన్నారు. త్వరలో ఆయిల్ పామ్ కలెక్షన్స్ సెంటర్ ను ప్రారంభిస్తామని పతాంజలి కంపెనీ జనరల్ మేనేజర్ టి వెంకటరమణ తెలిపారు. ఆసక్తిగల రైతులు ఉద్యాన అధికారులు గానీ ఆర్బికే అధికారులను గాని సంప్రదించవలెనని ఆత్మకూరు ఉద్యాన అధికారిణి కె.చందన తెలిపారు. అనంతరం జనార్ధన్ అనే రైతు ఐదెకరాల పొలంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడి సెరికల్చర్ ఆత్మకూరు నగేష్ , పతంజలి కంపెనీ ఏజీఎం టి రామకృష్ణ , జిల్లా మేనేజర్ మహదేవ్, డిప్యూటీ మేనేజర్ రమణారెడ్డి, ఫీల్డ్ స్టాఫ్ పవన్, మధు, మౌనిక, రవి, సాజిద్, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర – ఆత్మకూరు టౌన్: ఈనెల 18వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లా మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సు కర్నూలు జిల్లా కోల్స్ కాలేజ్ గ్రౌండ్ నందు జరుగుతుందని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు తెలిపారు. మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సు కరపత్రికలను బుధవారం ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి భాష పోగుల దరగయ్య సమక్షంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వనమాల పుల్లయ్య ఆధ్వర్యంలో కరపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మదనపల్లి బుజ్జి, ఎంఎస్పి తాలూకా ప్రధాన కార్యదర్శి మిద్దెల వరదరాజులు,ఎంఎస్పి మండల కార్యదర్శి షాబోలు రామారావు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కర్నాటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా సమాజాభివృద్ధిలో తోడ్పాటునందించాలని గ్రంథాలయ అధికారిణి రాధాబాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత సమాజాభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించాలని, గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠణాన్ని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి రోజు నిర్వహించే కార్యక్రమాలు వారం పాటు కొనసాగుతాయని, వాటిని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో రికార్డు అసిస్టెంట్ ఆర్.ఇ.శ్రీధర్ పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర – ఆత్మకూరు రూరల్ : సీపీఐ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితిల పిలుపుమేరకు పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయాలని కోరుతూ నవంబర్ 18న గ్రామ సచివాలయాల వద్ద ఆందోళను జయప్రదం చేయాలని సీపీఐ తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్, ఆత్మకూరు సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్.అహమద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు చాంద్ భాష,లాలు, మభాష,షబ్బీర్, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక డిపోల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : జిల్లాలోని ఆత్మకూరు, డోన్, నంద్యాల నియోజకవర్గాలలో ఇసుక రీచ్‌లు లేనందున ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చిన్న తరహా వినియోగదారుల కోసం ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో ఇసుక డిపోలు నిర్వహించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి బుధవారం తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గ ఇసుక నిల్వ కేంద్రంలో టన్ను ఇసుక రూ.884/-లు, డోన్ నియోజకవర్గ ఇసుక నిల్వ కేంద్రంలో టన్ను రూ.744/- చొప్పున ధర నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. సదరు దరఖాస్తు చేసుకునే ప్రైవేట్ వ్యక్తులకు గనుల శాఖ మినరల్ డీలర్ లైసెన్సు మంజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఈ ధరకు మాత్రమే ఇసుక సరఫరా చేయాల్సి వుంటుందన్నారు.నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలనుకునేవారు స్వంత భూమి,రవాణా వాహన వివరాలు కలిగిన పత్రాలతో ఈనెల 19వ తేదీలోగా నంద్యాల పట్టణం బొమ్మల సత్రం సమీపంలో ఉన్న క్రాంతి నగర్ లోని జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ముళ్ళకంప తొలగింపు

విశాలాంధ్ర – కోవెలకుంట్ల : మండల పరిధిలోని వెలగ టూరు గ్రామంలో స్మశాన వాటికకు వెళ్లే దారి ముళ్ళ కంపను గ్రామ టీడీపీ నాయ కుడు ధనుంజయుడు తన సొంత నిధులతో ముళ్ళకం పను తొలగించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా స్మశానానికి వెళ్లే దారిలో, స్మశానాలలో ముళ్ళకంప దట్టంగా పెరగడంతో అక్కడికి వెళ్లేందుకు దారి లేకుండా పోయింది. గ్రామస్తులు స్థానిక సర్పంచ్ సుధాకర్ రెడ్డికి విషయం తెలిపిన పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపించారు.విషయం తెలుసుకున్న టీడీపీ నాయకుడు ధనుంజ యుడు వెంటనే స్పందించి తన సొంత నిధులతో జెసిబిని పిలిపించి ముళ్ళ కంపని తొలగించారు. దీంతో ప్రజల హర్షం వ్యక్తం చేశారు.

ఇళ్ల స్థలాల కోసం సచివాలయాల వద్ద ఆందోళన

విశాలాంధ్ర – నంద్యాల అర్బన్ : సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 18వ తారీఖున పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి, పక్కా గృహాలు నిర్మించాలని బుధవారం సీపీఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం హయంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్లస్థలాలు పట్టాలు ఇచ్చారు. ఆయా ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాస యోగ్యం కానీ ప్రాంతాలలో కేటాయించడం జరిగిందన్నారు. టీడీపీ ప్రభుత్వం పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు.ఈ సమావేశంలో ఎఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి.శ్రీనివాసులు, ఏఐఎసఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్, కోశాధికారి సురేష్, సీపీఐ శాఖా కార్యదర్శులు యం.హబీబ్ బేగ్,దప్పు ఖలీల్, చాంద్ భాష పాల్గొన్నారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-అవుకు : నేటి నుండి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు అవుకు గ్రంథాలయ ఇన్చార్జి పి రామదాసు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ తేదీ బాలల దినోత్సవం జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు, 15వ తేదీ పుస్తక ప్రదర్శన, 16వ తేదీన గ్రంథాలయ ఉద్యమకారుల డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్,శ్రీ పోతులూరి నాగభూషణం, గాడి చెర్ల హరి సర్వోత్తమ రావులను స్మరించుకొనుట,17వ తేదీ, 18వ తేదీ విద్యా ర్థిని,విద్యార్థులకు వ్యాసరచన,చిత్రలేఖనం,వకృత్వ,క్రీడా పోటీలు నిర్వహించబడునని తెలిపారు.19వ తేదీన భారతదేశపు తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహిం చబడును తెలిపారు. 20వ తేదీన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడంతో గ్రంథాల య వారోత్సవాలు ముగుస్తాయని అన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 14, నవంబర్ 2024

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్. రవీంద్ర బాబు తెలిపారు. బుధవారం నగర పాలక, పోలీసు అధికారులతో కలిసి గాయత్రీ ఎస్టేట్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, రాజ్ విహార్, ఆనంద్ టాకీస్ ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. గాయత్రీ ఎస్టేట్ కూడలి వెడల్పు తగ్గించుటకు, రాజ్ విహార్ నందు వాటర్ ఫౌంటెన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ రద్దీ నివారణకు సంబంధించి రహదారుల భద్రత కమిటీ సూచనల మేరకు ఆనంద్ టాకీస్ వద్ద మరో కూడలి ఏర్పాటు చేస్తామని, తద్వారా బస్టాండ్ వైపు నుండి వచ్చే వాహనాలు కిసాన్ ఘాట్, వినాయక ఘాట్ వైపునకు మళ్ళించవచ్చన్నారు. ఫలితంగా రాజ్ విహార్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందన్నారు. కేసీ కెనాల్ వినాయక ఘాట్ వద్ద శుక్రవారం జరిగే కార్తీక దీపోత్సవానికి సంబంధించి పగడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు. పాత క్రిష్ణనగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద మురుగు కాలువ నీరు లీకేజీతో బ్రిడ్జి కింద మురుగునీరు చేరుతుందనే విషయం తెలిసిన వెంటనే, తాత్కాలికంగా పరిష్కారించామన్నారు. వారంలో సమస్యను శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఆరోగ్యాధి కారి డా.కె.విశ్వేశ్వర్ రెడ్డి, సీఐలు మన్సురుద్దీన్, హుస్సేన్, ఎంఈ సత్యనారాయణ, డీఈఈలు మనోహర్ రెడ్డి, క్రిష్ణలత బిల్డింగ్ సూపర్వైజర్ దామోదర్, బిల్డింగ్ ఇంస్పెక్టర్లు అంజాద్ బాష, దివాకర్, శానిటేషన్ ఇంస్పెక్టర్ అనిల్ పాల్గొన్నారు.

యురేనియం తవ్వకాలపై ప్రభుత్వ ప్రకటన హర్షణీయం

విశాలాంధ్ర -దేవనకొండ : ప్రజల పోరాటం నేపథ్యంలో యురేనియం తవ్వకాలపై ప్రభుత్వ ప్రకటనను స్వాగతిస్తున్నామని, ప్రజలకు మరింత భరోసా కల్పించవలసిన అవసరం ప్రభుత్వంపై ఉందని, అఖిలపక్ష రాజకీయ పార్టీలు తెలిపారు. బుధవారంనాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయం దగ్గర అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి నరసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బి.వీరశేఖర్, టీడీపీ నాయకులు మల్లికార్జున గౌడ్, వెలమకూరు సర్పంచ్ భాస్కర్, జనసేన నాయకులు నందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు సూరి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యురేనియం తవ్వకాల వార్తల నేపథ్యంలో మండల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురై ఉధృతమైన పోరాటం చేశారన్నారు. ఆయా గ్రామాల దగ్గర రాస్తారోకోలు, నిరసనలు, కలెక్టర్ కార్యాలయం ముట్టడి నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారన్నారు. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు అన్ని వర్గాల ప్రజలు పౌర సమాజం ఆయా గ్రామాల ప్రజలకు అండగా నిలిచారని, తద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రకటన కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాలు లభ్యత కోసం, పరిశీలన కోసం ఎలాంటి తవ్వకాలు జరపమని పేర్కొంటున్నారని, అయితే ప్రభుత్వం శాశ్వతంగా ఇక్కడ ఎలాంటి తవ్వకాలు ఉండవని ప్రజలకు భరోసా కల్పించే విధంగా ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పోరాటంలో అండగా నిలిచిన ప్రధానంగా మీడియాకు, విద్యావంతులు, మేధావులు, విద్యార్థులు, యువకులు, మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి వామపక్షాల నాయకులు, జిల్లా కేంద్రంలోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు మద్దతు పలికాయని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మండలంలోని సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించేందుకు ఈ పోరాటం పూర్తిగా నిలిచిందన్నారు. అయా రాజకీయ పార్టీల నాయకులు గిడ్డయ్య గౌడ్, యూసుఫ్, అశోక్, కౌలుట్ల, కృప, కృష్ణ, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, భాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జియో ట్యాగింగ్ వెంటనే పూర్తి చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలోని సచివాలయాల పరిధిల్లో పెండింగ్‌లో ఉన్న జియో ట్యాగింగ్‌లను తక్షణమే పూర్తి చేయాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవీ క్రిష్ణ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం గురురాఘవేంద్ర నగర్ 92వ సచివాలయాన్ని అదనపు కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పలు సచివాలయాల్లో జియో ట్యాగింగ్ తీవ్ర జాప్యం చేస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి సచివాలయంలో సిబ్బంది అంతా తప్పనిసరిగా ప్రతి ఇంటికీ వెళ్లి, రెండు రోజుల్లో జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని అదనపు కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్న రాముడు, ఆర్ఐ భార్గవ్, తిప్పన్న, క్లర్క్ మన్సూర్ పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: మహిళలు, బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా న్యాయ సేవా సంస్థ అధికారి జడ్జి శేషాద్రి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్ కార్యాలయంలో పొదుపు మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో న్యాయ సేవ సంస్థ అధికారి జడ్జి శేషాద్రి మాట్లాడుతూ మహిళలు, బాలికలు, యువతులు మహిళలకు కల్పించినచట్టాలపై అవగాహన పెంచుకొని సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలు తదితర విషయాలపై జరుగు సంఘటనలను ఎదుర్కొనేందుకు ప్రతి మహిళ చట్టాలని తెలుసుకొని ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోతహసీల్దార్ శ్రీనివాస రెడ్డి, ఎస్సై తిమ్మారెడ్డి ఎంపీడీఓ రాణెమ్మ,సీడీపీఓ వరలక్ష్మి, అడ్వకేట్లు మనోహర్, హేమలత, వెలుగు ఏపిఎం రమేష్, వెలుగు సీసీలు, మండల మహిళా సమాఖ్య మహిళలు, గ్రామైఖ్య సంఘంమహిళలు తదితరులు పాల్గొన్నారు.

పులకుర్తిలో పొలం పిలుస్తోంది..

విశాలాంధ్ర - కోడుమూరు : మండలంలోని పులకుర్తి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.రవి ప్రకాష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. బుధవారం పులకుర్తి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న పంటలు సాగుచేసిన రైతులకు కత్తెర పురుగు నివారణ చర్యల గురించి వివరించారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది కొండయ్య, అంజలి, రైతులు లక్ష్మన్న, హరినాథ్ రెడ్డి, రామగిడ్డయ్య, రంగన్న తదితరులు పాల్గొన్నారు. డిసెంబర్ 15లోగా ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద రబీ సీజన్‌లో వేసిన పంటలకు రైతులందరూ భీమా చెల్లించి నమోదు చేసుకోవాలని మండల వ్యవ సాయ అధికారి ఎన్.రవిప్రకాష్ తెలిపారు. రబీలో వంటలు వేసిన రైతులందరూ రైతు సేవా కేంద్రంలో అధికారులను సంప్రదించి, ఆయా పంటల ప్రీమియం చెల్లించి, భీమా నమోదు చేసుకోవాలన్నారు.

చివరి ఇంటి వరకు తాగునీరందిస్తాం

విశాలాంధ్ర - హొళగుంద: గ్రామంలోని చివరి ఇంటి వరకు తాగు నీరు అందిస్తామని గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ అన్నారు. హొళగుంద ఈబీసీ కాలనీ నుండి ఈద్గా కాలనీ వరకు కొత్తగా మంచినీటి పైప్ లైన్ పనులను బుధవారం సర్పంచ్ చెలు వాది రంగమ్మ, వార్డ్ మెంబర్ సుభాన్, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ ప్రారంభించారు. గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ మాట్లాడుతూ పంచాయతీ నిధులతో ప్రజలకు తాగునీటి అందించడానికి కొత్త పైపులైన్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలతో పాటు సీసీ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని, వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈద్గా ప్రజలకు తాగునీటి కోసం నానా అవస్థలు పడ్డారని, మంచినీటి పైపులై తీయాలంటూ ప్రజలు ఇచ్చిన జ్ఞాపకం మేరకు కొత్త పైప్లైన్ మంజూరు చేశామని అన్నారు. ఎన్నో ఏళ్ల నుండి ప్రజలు మంచినీటి పైప్ లైన్ కోసం ఎదురు చూశారని ప్రజలకు తాగునీటి సరఫరా చేసేబాధ్యత తమదేనని, ఏ ఒక్కరు తాగునీడి ఇబ్బంది పడకుండా చూసే బాధ్యత తమపై ఉందని అన్నారు. కాలనీలో కొత్త మంచినీటిపైప్ లైన్ ఏర్పాటు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

సమరశీల పోరాటాలకు సయ్యంటాం

విశాలాంధ్ర - ఆదోని : జిల్లాలో విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై సమరశీల పోరాటాలు కొనసాగిస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.సోమన్న, ఎస్.షాబీర్ బాషలు తెలిపారు. బుధవారం ఏఐవైఎఫ్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగంలో అనేక సమస్యలు నెలకొన్నాయని అన్నారు. జిల్లాలో అనేక మండలాలు కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ, కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేయక పోవడం దారుణమని అన్నారు. ఈ ప్రాంతంలో అధికంగా వలసలు వెళుతున్న పరిస్థితులు ఏర్పడితే, వాటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. జిల్లాలో విద్యాప్రమాణ స్థాయిలు తగ్గిపోతున్న నేపథ్యంలో, నూతన విద్యాసంస్థల నెలకొల్పాల్సిన అవసరం ఉంటే, ఉన్న విద్యాసంస్థలనే మూసివేసే దీనస్థితికి దిగజారని ఆరోపించారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు సమస్యలతో స్వాగతం పలుకుతున్న తరుణంలో, విద్యార్థులు అరకొర సదుపాయాలతోనే సతమతమవుతున్నారు. వసతిగృహ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, జిల్లాలో పలు మండలాల్లో వసతి గృహాలకు సొంత భవనాలు లేవన్నారు. వసతి గృహాలకు రెగ్యులర్ వార్డెన్‌లు లేక, విద్యార్థులే వార్డెన్‌ల పాత్ర పోషిస్తూ, కాలం వెలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు నగరంలో ఉన్న ఉర్దూ యూనివర్సిటీ గతంలో టీడీపి ప్రభుత్వం మంజూరు చేయగా, అప్పుడు అరకొరగా నిధులు కేటాయించారని, వాటితో కేవలం పునాదులు మాత్రమే వేశారన్నారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో అనేక బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులో ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయాలని గతంలో పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన, రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో, కళాశాలలో అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, కొన్ని సందర్భాల్లో విద్యార్థులే ఉపాధ్యాయ అధ్యాపకుల పాత్ర పోషించుకుంటూ, చదువుకుంటున్నారని అన్నారు. ఇలాంటి సమస్య లపై మంగళవారం జరిగిన ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా 30వ మహాసభల్లో తీర్మాణాలను చేశామన్నారు.

జిల్లా నూతన కమిటీ ఎన్నిక : కర్నూలు జిల్లా 30వ మహాసభలో జిల్లా నూతన అధ్యక్షుడిగా డి.సోమన్న, ప్రధాన కార్యదర్శిగా ఎస్.షాబీర్ బాష, ఉపాధ్యక్షులుగా రంగస్వామి (కోడుమూరు), ఈరేష్ (కోసిగి), శ్రీకాంత్ (మద్దికేర), సహాయ కార్యదర్శులుగా ఎస్.శరత్ కుమార్ (కర్నూలు), దస్తగిరి (ఆదోని), థామస్ (మంత్రాలయం)లతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులుగా 21 మంది, సమితి సభ్యులుగా 41 మంది ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

అంబులెన్స్ డ్రైవర్లు, ఓనర్లు ఏఐటీయూసీలో చేరిక

విశాలాంధ్ర - కర్నూలు : నగరం లోని ప్రభుత్వ హాస్పిటల్, ప్రైవేట్ హాస్పిటల్లో పేషంట్లను, చనిపోయిన శవాలను అంబులెన్స్‌లో తోలుతున్న 20 మంది అంబులెన్స్ డ్రైవర్స్ ఓనర్స్ బుధవారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, జి.చంద్ర శేఖర్ సమక్షంలో ఏఐటీయూసీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.మునెప్ప మాట్లాడుతూ అంబులెన్స్ డ్రైవర్లు, ఓనర్లు పేషెంట్లను, మృతి చెందిన శవాలను చేరవేసే సమయంలో ఒక్కొక్కసారి అంబులెన్సు రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని ఆ సమయంలో డ్రైవర్లు దివ్యాంగులుగా అయినా, దురదృష్టవశాత్తు మరణించే పరిస్థితిలో ఉంటాయని ఆవేదన చెందారు. అనంతరం కర్నూలు అంబు లెన్స్ డ్రైవర్స్, ఓనర్ల సంఘానికి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. యూనియన్ అధ్యక్షులుగా ఐ.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా ఎస్. అబ్దుల్ ఖాదర్, ఎస్.రహీం బాష, ప్రధాన కార్యదర్శిగా ఎస్. అప్సర్ బాష, జాయింట్ సెక్రటరీగా ఎస్ సాకిర్‌బాష, ఆర్.భాస్కర్ నాయక్, ట్రెజరర్‌గా ఎస్.ఫజల్ బాషలను ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ కార్యదర్శి టి.రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల ఈశ్వర్, ఎన్. రాము, ఈశ్వర్ రెడ్డి, నల్లన్న పాల్గొన్నారు.

పత్తి తూకాల్లో ఘరానా మోసం..

విశాలాంధ్ర - దేవనకొండ : రైతన్నలు కష్టపడి పండించిన పత్తి పంట చేతికి వచ్చిన సమయంలో గ్రామాల్లో దళారులు దోపిడీకి పాల్పడుతున్నారు. కొనుగోళ్లలో తూకా ల్లో మోసానికి ఒడిగడ్డి రైతులను దోచుకుంటున్నారు. రైతన్నలు కష్టపడి పండించిన పత్తి పంట చేతికి వచ్చిన సమయంలో దళారులు దోపిడీకి పాల్పడుతున్నారు. కొనుగోళ్లలో తూకాల్లో మోసానికి ఒడిగడ్డి రైతులను దోచుకుంటున్నారు. దేవనకొండ మండలంలో ఓ దళారీ పత్తి రైతులను మభ్యపెట్టి కొనుగోళ్లు జరుపుతునట్లు కొన్ని రోజులుగా ఈ తంతు జరుగుతుండగా ఒక బస్తాకు 8 నుంచి పది కేజీలు అదనంగా తూకం వేస్తున్నాడని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాటలో రిమోట్ సెట్ చేసి దళారులు పత్తి రైతులను మోసం చేస్తున్నట్లు సమాచారం. మార్కెట్‌కు పోదామంటే ధర గిట్టుబాటుగా లేదు. రవాణా ఖర్చులు అధికం ఉండటంతో దాంతో ఊళ్లోనే అమ్ముకుందామని. ఇక్కడ అమ్ముతుంటే దళారులు మోసం చేస్తున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

అప్పుడు అనుమతులిచ్చి, ఇప్పుడు కుట్ర అంటారా..

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వంతోపాటు సర్పంచ్‌లతో యురేనియం తవ్వకాలకు అనుమతి ఇస్తున్నట్లు తీర్మాణాలు చేసి ఇప్పుడు అధికారం పోగానే యురేనియం తవ్వకాలంటూ వైసీపీ రచ్చరచ్చ చేస్తుందని ఇది వైసీపీ చేసిన కుట్ర అని టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎంపీ బస్తిపాడు నాగరాజులు విమర్శించారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో వారు పాత్రికేయుల సమావేశం నిర్వహి ంచారు. దేవనకొండ మండలంలో మొదట బంగారు గనుల సర్వేపేరుతో వచ్చిన వారు 2019 వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత యురేనియం తవ్వకాలను నిర్వహించేందుకు అనుమతు ఇచ్చారన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి రామనాయుడు, ఆదేశాల మేరకు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కేఈ శ్యాంబాబు, దస్తగిరి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తాను కలసి ఆ ప్రాంతం పర్యటించి సీఎం చంద్ర బాబుకు అక్కడి ప్రజల డిమాండ్‌లను తెలియ చేయడం జరిగిందన్నారు. మంత్రి టీజీ భరత్‌తో ప్రజాప్రతినిధుల కోరిక మేరకు అసెంబ్లీలో తీర్మాణం చేసి పరిశోధనకోసం బోర్ల తవ్వకాలను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారాన్నరు. జిల్లా కలెక్టర్‌కు ఈ విషయమైన అదేశాలు జారీచేశారని ప్రజలకు తెలియచే శారన్నారు. ఇందుకు హర్షం వ్యక్తం చేస్తూ కప్పట్రాళ్ళలలో థ్యాంకూ సీఎం కార్యక్రమం తొందరలో నిర్వహిస్తామన్నారు. ఎంపీటీసీ స్థాయి నుండి ఎంపీగా తనను చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుదేనని ఎంపీ బస్తిపాదు నాగరాజు అన్నారు. అనంతం పదవులు చేపట్టిన నూతన చైర్మెన్‌లను సన్మాణిం చారు. ఈ సమావేశంలో కుడా చైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కప్పట్రాళ్ళ బొజ్జమ్మ, కురబ దేవేంద్రప్ప, నంద్యాల నాగేంద్ర, జేమ్స్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడి మృతి బాధాకరం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పరిధిలోని కల్లుకుంట గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు చిన్న నాగప్ప మృతి చెందడం టీడీపీకి తీరని లోటని టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అన్నారు. బుధవారం గుండె పోటుతో మృతి చెందిన నాగప్ప మృతదేహానికి పార్టీ కండువా కప్పి, పూలమాలల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అధైర్య పడొద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం చేశారు. ఈ నాయకులు నరవ రమాకాంత్ రెడ్డి, నల్లగొని రఘునాథ్ రెడ్డి, బాబురావు స్వామి, బసలదొడ్డి దొడ్డి ఈరన్న, దాసప్ప రెడ్డి, దశరథ రాముడు, నీలకంఠ రెడ్డి, మీసేవా ఆంజనేయ, మల్లికార్జున, బొగ్గుల తిక్కన్న, బొగ్గుల నరసన్న, బాష, మహమ్మద్ రఫిక్, చిరుతపల్లి తాయన్న, బీటీ నాయుడు, మీసేవా వీరేష్, ఐటీడీపీ ఎండి షఫీ పాల్గొన్నారు.

ఓటమి, గెలుపుకు నాంది..

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ఓటమి గెలుపుని నేర్పుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి సామ్యూల్ పాల్ అన్నారు. బుధవారం చిన్నటేకూరు వద్ద ఉన్న ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ గ్రౌండ్‌లో అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఓడిపోతే కృంగిపోకూడదని, తదుపరి గెలుపుకు నాందిగా తీసుకోవాలన్నారు. ఇది చరిత్ర చెప్పిన వాస్తవమన్నారు. అనంతరం ఫుట్ బాల్ క్రీడలో పాల్గొనే క్రీడాకారులను కరచాలనంతో అభినందించి ప్రోత్సహించారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కేజే రెడ్డి మాట్లాడుతూ తాము రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఇలాంటి పోటీలు విద్యార్థులకు నిర్వహించటం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జస్మిత్ కౌర్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పరుశ రాముడు, ఐ.రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని గుర్తించండి..

విశాలాంధ్ర -దేవనకొండ : మండల పరిధిలోని కుంకనూరు రెవెన్యూలో 591 సర్వేర్ నంబర్‌లో ప్రభుత్వ భూమిని ఉంది. కానీ 597 సరేయ్వర్ నంబర్‌లోకి ప్రభుత్వ భూమిని నమోదు చేయించుకున్నారని మండలంలోని కొందరు ఆరోపించారు. గత కొన్ని ఏళ్లుగా ఇలానే కొనసాగుతున్నా అధికారులకు మాత్రం దాదాపు 8 నుండి 10 కొలతలు వేసిన ప్రయోజం లేకపోలేదు. బుధవారం పత్తికొండ ఆర్డీవో భూమిని పరిశీలించి మండల 591లో కొలతలు వేసి ప్రభుత్వ భూమిని గుర్తించి రిపోర్ట్ ఇవ్వాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. డిప్యూటీ తహశీల్దార్ సుదర్శన్, రెవెన్యూ సిబ్బంది, భూయజమానులు పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: పట్టణ సీఐగా శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భముగా ఆయన పత్రికా ముఖంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తనను సంప్రదించవచ్చని చెప్పారు. ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కాపాడుతానన్నారు. చట్ట విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

కార్పొరేషన్ డైరెక్టర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-పత్తికొండ: కురువ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైన పర్ల శ్రీనివాసులును బుధవారం టీడీపీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ టీడీపీలో శ్రీనివాసులు చురుకుగా పనిచేస్తూ జడ్పీటీసీగా, మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారన్నారు. శ్రీనివాసులను కురవ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపీ బస్తి పాటి నాగరాజు, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర నాయకులు రామానాయుడు, మాజీ జడ్పీటీసీ పురుషోత్తం చౌదరి, మండల కన్వీనర్ కడవల సుధాకర్, మాజీ సర్పంచ్ తిప్పన్న, నాయకులు రమేష్, ప్రకాష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

104 ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఆస్పరి : 104 ఉద్యోగుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రం ఆస్పరిలో స్థానిక చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి 104 ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. 104 ఉద్యోగులు యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందక కుటుంబ పోషణ కష్టంగా మారిందన్నారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తే ప్రజాధనం వృధా కాకుండా ఉంటుందన్నారు. 104 ఉద్యోగులు మహబూబ్ బాష, శివ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మంచినీటి సమస్య పరిష్కరించాలి

సర్వసభ్య సమావేశంలో సభ్యుల డిమాండ్

విశాలాంధ్ర - తుగ్గలి: మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌లు పని చేయడం లేదని, పాఠశాలలో ఉండే తాగునీటి సమస్య పరిష్కరించాలని మండల పరిషత్ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తుగ్గలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ నాగప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ ఎర్ర నాగప్ప, జడ్పీటీసీ పులికొండ నాయక్‌లు మాట్లాడుతూ గతంలో జరిగిన రీ సర్వేలో తప్పులను సరిచేయాలని, విధులకు సక్రమంగా హాజరుకాని సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. తుగ్గలి ఎంపీటీసీ రాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సమస్య కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ లు పని చేయడం లేదన్నారు. ఉప్పర్లపల్లి వద్ద ఏర్పాటుచేసిన సుజల స్రవంతి వాటర్ పథకంను రీఓపెనింగ్ అయ్యే విధంగా చూడాలని అన్నారు. మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్బాషా మాట్లాడుతూ రాతన గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయాయని, వాటిని చేపట్టాలని తెలిపారు. రాంపల్లి సర్పంచ్ మణేంద్ర మాట్లాడుతూ తమ గ్రామంలో చాలామంది ఇంటి నిర్మాణాలు చేపట్టారని, వాటికి బిల్లులు చెల్లించాలని అన్నారు. డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు మాట్లా డుతూ రీసర్వేలో తప్పులు జరిగాయని పలువురు రైతులు ఫిర్యాదులు చేసినది వాస్తవమేనని, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఎంపీడీవో విశ్వమోహన్ ,పశు వైద్యధికారి ప్రణీత, ఈఓఆర్డీ శ్రీహరి, హౌసింగ్ డీఈఈ విజయకుమార్, ఏపీవో హేమ సుందర్, పంచాయతి కార్యదర్శి గోపాల్, ఐసీడీఎస్ సూపర్వైజర్ అంబిక, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం : ఆర్డీవో

విశాలాంధ్ర -చిప్పగిరి: నూతన రైల్వే ప్రాజెక్టు నిర్మాణం కొరకు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తామని పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్ అన్నారు. బుధవారం మండల ఇన్చార్జి ఇజాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో నూతన రైల్వే ప్రాజెక్టు నిర్మా ణం కొరకు భూములు కోల్పోయే రైతుల పొలాలను పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని పడమటి గుంతకల్లు నుండి మల్లప్ప గేట్ కంటోన్మెంట్ స్టేషన్ వరకు నూతన రైల్వే లైన్ నిర్మించడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను మండల కేంద్రమైన చిప్పగిరితో పాటు మండల పరిధిలోని దౌల్తాపురం, నంచర్ల గ్రామాలకు చెందిన రైతుల పొలాలు కోల్పోవాల్సి వస్తుందని, న్యాయం చేస్తామన్నారు. రైల్ ఓవర్ రైల్ లైన్ నిర్మాణం కొరకు దాదాపు5.5 కిలోమీటర్ల పొడువున రైల్వే ప్రాజెక్టు నిర్మించేందుకు రైల్వే అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో రైతుల పొలాలను పరిశీలించడం జరిగిందన్నారు. అనంతరం చిప్పగిరి తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి వలు రికార్డులనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ నారాయణ, రెవెన్యూ కార్యదర్శి గోవిందప్ప, పెద్దన్న ఆంజనేయులు, మల్లికార్జున, రంగన్న, చందు నాయక్, వన్నూరు పాల్గొన్నారు.

అరవింద్ కుమార్ నియామకంపై హర్షం

విశాలాంధ్ర - ఆదోని క్రైం: గుంతకల్ డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్‌గా ఆదోని పట్టణానికి చెందిన అరవింద్ కుమార్ ఎం.గాంధీని నియమించడం హర్షించదగ్గ విషయమని ఆదోని రోటరీ క్లబ్ సభ్యుడు ప్రశాంత్ గాంధీ, సోషల్ వర్కర్ నసిరుద్దీన్ పటేల్ అన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆదోని పట్టణానికి చెందిన ప్రముఖ వస్త్ర దుకాణ వ్యాపారులు అరవింద్ టెక్స్టైల్స్ దుకాణానికి చెందిన అరవింద్ కుమార్ ఎం.గాంధీని డీఆర్‌యూసీసీ మెంబర్‌గా సెంట్రల్ రైల్వే గుంతకల్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ మనోజ్ ఎన్నుకోవడం ఆదోనికి అవకాశం రావడం శుభ సూచికమన్నారు.

పేదోడి సొంతింటి కల నెరవేర్చాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదోడి సొంతింటి కలను ప్రభుత్వం నెరవేర్చాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజబాబు, ఏపీ రైతు సంఘం సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇంటి నివాస స్థలాల పట్టాలు ఇచ్చినప్పటికీ స్థలాలను చూపించకపోవడం పేదవాడి జీవితాలతో చెలగాటమాడుతున్నారా అంటూ ఆగ్రహ వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి మూడు సెట్ల ఇంటి స్థలం కేటాయించి, రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా సభ్యులు షేక్షావలి, సీపీఐ సీని యర్ నాయకులు విరుపాపురం శివరాములు, దొడ్డికేరి ఉరుకుందు, చిన్న పెండేకల్లు హనుమంతు, చిన్న హరివనం మల్లేష్, ధనాపురం ఖాజా బాష పాల్గొన్నారు.

ప్రతి రైతు క్రాప్ ఇన్సూరెన్స్ చేసుకోవాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : ప్రతి రైతు రబీ సీజన్లో సాగు చేస్తున్న పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమాయోజన కింద వాతావరణ బీమా కింద క్రాప్ ఇన్సూరెన్స్ తప్పకుండా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని కొత్తకోట, ఈర్లదిన్నె గ్రామాల యందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

రైతు సమస్యలు పరిష్కరించడంలో విఫలం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : రైతు సమస్యలను పరిష్కరించడంలో తహశీల్దార్ ఘోరంగా విఫలం చెందారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వస్తే అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. రైతులు చెప్పులు అరిగేలా కార్యాలయం చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో రైతులందరికీ రూ.20 వేల పెట్టుబడి సాయం కింద ఇస్తామని హామీ ఇచ్చిందని, ఎన్నికలు పూర్తయి అధికారం చేపట్టి ఆరు నెలలైనా ఇచ్చిన హామీ నెరవేర్చలేదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించి వెంటనే రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు రూ.20 వేలు జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ శ్రీనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిక్కన్న నాగరాజు, ఈరన్న, వీరేష్, గోపాలు, ఇర్ఫాన్ పటేల్, నూర్ బాష పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, గురువారం 14, నవంబర్ 2024

యురేనియం తవ్వకాలు నిలుపుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

విశాలాంధ్ర -దేవనకొండ : ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి పాలాభిషేకం చేసి, కప్పట్రాళ్ల గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని రోజులుగా కప్పట్రాళ్ల ఫారెస్ట్‌లోని యురేనియం తవ్వకాల గురించి ప్రజలు భారీ ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయం తెలిసిందే. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యురేనియం తవ్వకాలను నిలుపుదల వేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామ ప్రజలు మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రులు రామనాయుడు, టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎమ్మెల్యేలు శ్యాంబాబు, దస్తగిరి, ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జి వీరభద్ర గౌడ్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం చంద్రబాబు ఫోటోకు మహిళలు గ్రామ ప్రజలు పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తపరిచారు. తాము చేసిన విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం విని న్యాయం చేసినందుకు ఎప్పటికి రుణపడి ఉంటామని తెలిపారు. తమ గ్రామం ఫ్యాక్షన్ నుండి బయటికి వచ్చిందని, ఒక ఐపీఎస్ అధికారి తమ గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేశారని గుర్తుకు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయూతతో ఇంకా తాము అభివృద్ధి బాటలో నడుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీకి, ప్రజా సంఘ ప్రతినిధులకు, వామపక్ష ప్రతినిధులకు, జిల్లా కలెక్టర్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, ప్రోగ్రామ్ మేనేజర్ బి.నారాయణ, చింతమను రవికుమార్, చింపిరాన్న, రైతు సంఘం అధ్యక్షుడు కే రాజు, మంగలి వెంకన్న, మధు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు మృతదేహాలే మొదటి గురువులు..

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మెడికల్ కాలేజీలో అనాటమీ డిపార్ట్మెంట్ నందు మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులు మృతదేహంపై ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ మాట్లాడుతూ బుధవారం మృతదేహంపై ప్రమాణంను కేడావరిక్ ఓథ్ అంటారని తెలిపారు. వైద్య విద్యార్థులకు మృత దేహాలే మొదటి గురువులని, అందుకే అనాటమీ డిపార్ట్మెంట్‌నందు ఇక్కడ మరణించిన వారు జీవించి ఉన్న వారికి పాఠాలు చెబుతారు అని వ్రాసి ఉంటుందన్నారు. వైద్య విద్యార్థులు మృతదేహంపై ప్రాక్టికల్స్ నిర్వహిస్తారని, మానవ శరీరంలో అంతర్గతంగా ఏయే భాగాలు ఎక్కడెక్కడ వుంటాయి, ఎలా వుంటాయి అని నేరుగా చూడడం, స్పృశించడం ద్వారా తెలుసుకుంటారన్నారు. మరణించినా వైద్య విద్యార్థులకి పాఠాలు చెబుతున్న మృతదేశానికి వారి కుటుంబ సభ్యులని గౌరవించడం, కృతజ్ఞత తెలపడం వైద్యుల బాధ్యత అని తెలిపారు. ఈ నేపథ్యంలోనే మొదటి సంవత్సరం విద్యార్థులకి ప్రమాణం చేయిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్‌లు డాక్టర్ హరి చరణ్, డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ రేణుక దేవి, డాక్టర్ విజయా నంద్ బాబు, అనాటమీ హెచ్ఓడీ, ప్రొఫెసర్ డాక్టర్ శోభారాణి, అసోసియేట్లు డాక్టర్ ప్రశాంతి, సోమశేఖర్, విజయలక్ష్మి దేవి, అసిస్టెంట్‌లు డా.అపర్ణ, డా.సోనీ ఝాన్సి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

వేగంగా జరుగుతున్న సీసీ రోడ్డు పనులు

విశాలాంధ్ర - హొళగుంద: ఉపాధి హామీ పథకం నిధులతో సీసీ రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరయ్యాయి. రోడ్డు పనులకు ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ బి.వీరభద్ర గౌడ భూమి పూజ చేశారు. స్థానిక రాజా పంపన గౌడ్ ఇంటి నుండి ఆంజనేయ స్వామి గుడి వరకు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయి. రాజా నగర్ కాలనీ, సిద్దేశ్వర నగర్‌లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి. ఈ బీసీ కాలనీలో రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు రోడ్డును చదును చేసి చిప్స్ వేశారు. వర్షాకాలంలో రోడ్లు అధ్వానంగా మారి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగించాయి. టీడీపీ నాయకుడు రాజా పంపన గౌడ్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బి వీరభద్ర గౌడ సహకారంతో గ్రామంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు చేపట్టామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో పల్లె ప్రగతి జరుగుతుందని కొనియాడారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం : ఆర్డీవో



విశాలాంధ్ర-పత్తికొండ: లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, ఆడ శిశువులను గర్భంలోనే తుడిచి వేయడం చట్టరీత్యా నేరమని ఆర్డీవో డాక్టర్ భరత్ నాయక్ అన్నారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో పీసీపీ ఎన్‌డీటీ సబ్ డిస్టిక్ లెవెల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఆడ శిశువులను కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. కొత్త స్కానింగ్ కేంద్రాలు, కొత్త రిజిస్ట్రేషన్లు రెన్యువల్ కు దరఖాస్తు చేసుకున్న వాటిని ప్రోగ్రాం ఆఫీసర్లు తనిఖీ చేయాలని ఆదేశించారు. తనిఖీల రిపోర్టులను పీసీపీఎన్‌డీటీ జిల్లా స్థాయి కమిటీకి సమర్పించి ఆమోదం పొందాలన్నారు. పీసీపీఎన్‌డీటీ జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ నాగప్రసాద్, గైనకాలజిస్ట్ డాక్టర్ కల్పన, డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి, సీఐ జయన్న, డిస్టిక్ పీసీపీఎన్‌డీటీ మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత, డిస్ట్రిక్ట్ డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి, ఎన్జీవో రామ్మోహన్, అక్బర్ బాష పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని పట్టణానికి చెందిన వడ్డే అభిరామ్ రాజ్ నిరూపించారు. ఇటీవల గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 ఫుట్బాల్ పోటీలో సత్తాచాటి తన వ్యక్తిగత ఆటను కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. ఈ పోటీలు డిసెంబర్ నెల మొదటి వారం మణిపూర్ రాష్ట్రం ఇంపాల్ నగరంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికవ్వడం పట్ల పట్టణ ప్రజలు క్రీడాకారులు హర్షించారు.

ఎంపీని సన్మానించిన కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: కురువ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లుగా నూతనంగా ఎన్నికైన రామకృష్ణ, వెంకట రాముడులు కర్నూలుఎంపీ బస్తిపాటి నాగరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కురువ కార్పొరేషన్‌లో డైరెక్టర్ పదవులు రావడానికి సహకరించిన ఎంపీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన డైరెక్టర్లుగా ఎన్నికైన రామకృష్ణ, వెంకట రాముడులను ఎంపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాండ్ పోటీలు మాంటిస్సోరి ఇండస్‌లో

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాష్ట్ర ఇంటర్ స్కూల్ బ్యాండ్ పోటీలు కర్నూలు జిల్లా మాంటిస్సోరి ఇండస్ పాఠశాల యందు 14 2024న నిర్వహించడం జరుగును. ఈ పోటీలకు దాదాపు 11 బ్యాండ్ జట్లు పాల్గొంటున్నాయి మొత్తం 300 మంది పోటీదారులు పాల్గొంటున్నారు ఈ రాష్ట్రస్థాయి స్కూల్ బ్యాండ్ పోటీలు సమగ్ర శిక్ష మరియు స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా సమగ్ర శిక్ష రాష్ట్ర సంచాలకులు బి.శ్రీనివాసరావు, కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష హాజరవుతున్నారు. రీజనల్ జాయింట్ డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ కె.శామ్యూల్ ఉమ్మడి జిల్లాల విద్యాశాఖ అధికారులు ఎస్.శామ్యూల్ పాల్, పి.జనార్దన్ రెడ్డి, రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి రీజినల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ బానుమూర్తి రాజు రానున్నారు. ఇక్కడ గెలుపొందిన స్కూల్ బ్యాండ్ పాఠశాలలు కర్ణాటక రాష్ట్రము దావనగిరిలో జరిగే సౌత్ జోన్ పోటీలలో పాల్గొంటారని తెలియపరచడం జరిగింది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - పాణ్యం : మండలంలో పరిధిలో గల మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి, ప్రసవాల వివరాలను మెడికల్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టికతో పాటు ప్రసవాల రిజిస్టరు, మందుల స్టాక్ వివరాలు, ఇతర వైద్య రికార్డులను పరిశీలించి ఆసుపత్రి పనితీరు సక్రమంగా లేదని పనితీరు మెరుగుపరచుకొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. ఔషధ స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తూ కాలం చెల్లిన మందులు ఏమైనా ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. ఫార్మసిస్ట్ పనితీరు సక్రమంగా లేకపోవడంతో క్రమశిక్షణా చర్యలు గైకొనాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తను తొలగించి పారిశుద్ధ చర్యలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ఔషధ,హెల్త్ కార్డుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య కేంద్రాధికారి డా.సునీత, వైద్య సిబ్బంది సుబ్బారెడ్డి ఆసుపత్రిలో ఉన్నారు.

వీఆర్‌ఓలకు సర్వే ప్రాక్టికల్ టెస్ట్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల జిల్లా రెవిన్యూ శాఖలో పని చేస్తున్న విఆర్ఓ, జూనియర్ అసిస్టెంట్‌లకు పదోన్నతులు కల్పించేందుకు సర్వేపైన భూ సర్వే, రికార్డుల శాఖా అధికారులు ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహిం చారు. గురువారం నంద్యాల పట్టణం బొమ్మల సత్రం వద్ద ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదా నంలో ఇటీవల శిక్షణ పొందిన 13 వ బ్యాచ్‌కు చెందిన 13 మంది విఆర్‌ఓ లకు, జూనియర్ అసిస్టెంట్ లకు ప్రాక్టీకల్ టెస్ట్ నిర్వహించారు. స్పెషల్ అధికారిగా ఉద్యాన శాఖ జిల్లా అధికారి నాగరాజు పర్యవేక్షణలో, భూ సర్వే, రికార్డుల శాఖా జిల్లా సహాయ సంచాల కులు ఏపీ జయ రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సర్వే టెస్టులో 12 మంది అభ్య ర్థులు పాల్గొ న్నారు. ఏడి జయ రాజు మాట్లాడుతూ భూ సర్వేలు పక్కాగా ఉండాలనే లక్ష్యంతో విఆర్ఓల కు సర్వేపై అవగాహన కల్పిస్తున్నామని, అందులో భాగంగానే ప్రాక్టీకల్ టెస్ట్ నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఈ టెస్టులో పాసయితే వారికి పదోన్నతి లభిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువగా భూ సమస్యల పైనే పిర్యాదులు వస్తున్నాయన్నారు. భూసర్వే, రికార్డుల శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ కృష్ణకుమార్, ఆత్మకూర్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే చంద్రపాల్, సర్వేయర్ సహదేవుడు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండు పంటలతో లాభాలు పొందండి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : వ్యవసాయ సబ్ డివిజన్‌లో ఒక శనగ పంటను మాత్రమే సాగు చేస్తున్నారని అలా కాకుండా శనిగ పంట కంటే ముందు మినుము, పెసర పంటలను సాగు చేసి అనంతరం శనగ పంటను సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చు అని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం కోవెలకుంట్ల మండల పరిధిలోని గుంజలపాడు గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 నుండి ఏడాదికి రెండు పంటలు సాగు చేసి అధిక లాభాలు పొందాలని సూచించారు. రబీలో గ్రామం యూనిట్ గా శనగ, వరి, జొన్న, మినుము పంటల మండల యూనిట్‌గా వేరుశెనగ, ఉల్లి పంటలు జిల్లా యూనిట్ గా దిగుబడి ఆధారిత పంటలు బీమా యందు నోట్ పై చేయించడం జరుగుతుందన్నారు. ఈ పంటలు సాగుచేసిన రైతులు పంటలకు సంబంధించి పంట బీమా ప్రీమియం రైతులు స్వచ్ఛందంగా బ్యాంకులకు, కామన్ సర్వీస్ సెంటర్‌కు, గ్రామ సచివాలయాల యందు బిల్లులు చెల్లించి రసీదులు పొందాలన్నారు. ఈ క్రాప్ పంట నమోదు చేయించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి నిరంజన్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించి వ్యవసాయ శాఖ ద్వారా ప్రస్తుతం అమలు పరుస్తున్న పథకాలు గురించి రైతులకు తెలిపారు. సాగులో ఉన్న వరి పంట కోత దశలో ఉన్నదని, వరి కోసిన తర్వాత రెండవ పంటగా అపరాలు అయిన మినుము లేదా పెసర లేదా అలసంద సాగు చెయ్యాలని దీని వలన భూమిలో చౌడు తగ్గి సారవంతంగా తయారవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ నాగమణి, ఉద్యాన సహాయకులు వెంకట శివుడు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కృష్ణ స్వామి, నాగేంద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాపురం గ్రామములో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల పరిధిలోని బాపురం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వరప్రసాద్ రైతులకు పంటలపై పలు సూచనలు ఇచ్చారు. ఈనెల 13,14,15 తేదీ వరకు వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపిందని, రైతులు ముందు జాగ్రత్తలు తీసుకొని పంటలను కాపాడుకోవాలని సూచించారు. వర్షం ఎక్కువైతే వరి, వేరుశనగ పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా బయటకు పంపాలన్నారు. తార్పలీను పట్టాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పత్తి తీతలు చివరి దశలో ఉన్నాయని, వాటిని వాయిదా వేసుకోవాలని లేనిపక్షంలో పత్తి వర్షంలో తడవకుండా కాపాడుకోవాలని సూచించారు. కంది పంటలో నీరు నిలబడితే పొలం గట్లను తెంచి నీటిని బయటకు పంపాలని, లేకపోతే వేరు కుళ్ళు, ఎండు తెగులు ఆశించే అవకాశం ఉందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో కరువు కారణంగా దెబ్బతిన్న పంటలు రైతులు ఆధార్, అకౌంట్ బుక్ జిరాక్స్ కాపీలతో ఈనెల 16వ తేదీలోపు రైతు సేవా కేంద్రంలో సిబ్బందికి ఇవ్వాలని కోరారు.

సహకార వారోత్సవాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : వికసిత్ భారత నిర్మాణ్ లో భాగంగా జిల్లాలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సహకారశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఛాంబర్ లో అఖిల భారత సహకార వారోత్సవాల వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా సహకార అధికారి వెంకట సుబ్బయ్య, డ్వామా పిడి జనార్దన్ రెడ్డి, ఇతర సహకారశాఖా ధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మెరుగైన వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా వివిధ రంగాలలో సహకార రంగాల అభివృద్ధి, సంఘాల విజయ గాధలను తెలియ పరిచే లక్ష్యంతో సహకార వారోత్సవాలను ఈనెల 14 నుండి 20 తేది వరకు నిర్వహిస్తూ విజయవంతం చేయాలన్నారు. గత సంవత్సరంలో జరిగిన అభివృద్ధిని సమీక్షించుకొని భవిష్యత్తుకు కావలసిన ప్రణాళికలను తయారుచేసి అమలు పరచడం, సహకార వ్యవస్థలో జరిగే మార్పులను, నూతన చట్టాలను సభ్యులకు తెలియజేస్తూ ప్రజలలో సహకార, ఉద్యమం పట్ల నమ్మకాన్ని, ఆసక్తిని కలగజేయడం సహకార వారోత్సవాల ముఖ్య ఉద్దేశమన్నారు.

వందశాతం ఉత్తీర్ణత లక్ష్యం : డీఈవో

విశాలాంధ్ర - చాగలమర్రి : ఈ ఏడాది జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో పదవి తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతా లక్ష్యం సాధిస్తామని జిల్లా విద్యా శాఖాధికారి జనార్ధన రెడ్డి తెలిపారు.చాగలమర్రి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేసామన్నారు. జిల్లా కలెక్టర్ తో ఈ విషయాలపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు.పదవ తరగతి లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యక శ్రద్ధ కనబరచి,వారిని ఉత్తీర్ణులుగా చేసే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.గత ప్రభుత్వంలోని నాడు - నేడు ను మనబడి - మన భవిష్యత్తుగా పేరు మార్చి పాఠశాలలను తీర్చిదిద్దుతామన్నారు. ఎఫ్ఎల్ఎన్ ట్రెనింగ్ ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారడంతో స్థానిక పట్టణాలలో నిర్వహించేలా చర్యలు తీసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ న్యాంతుల్లా, ఇన్‌చార్జ్ హెచ్ఎం ఐడికె శాస్త్రి, పాఠశాల కమిటీ చైర్మన్ గౌస్ మొహిద్దిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పాణ్యం : గ్రంథాలయ వారోత్సవాలను ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పాణ్యం గ్రంథాలయ అధికారిని భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 14న గ్రంథాలయ వారోత్సవ ప్రారంభ వేడుకలు,15న పుస్తక ప్రదర్శన,16న గ్రంథాలయ వ్యవస్థాపకుల చర్చ వేదిక, వ్యాసరచన పోటీలు,17న స్వాతంత్ర సమరయోధులపై ప్రసంగాలు, 18న విద్యార్థులకు క్విజ్ పోటీలు విజయానికేతన్, కెఆర్ఆర్ పాఠశాల నందు,19న మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలపై ప్రత్యేక ప్రసంగాలు, 20న ముగింపు వేడుకలు సందర్భంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రంథాలయ పాఠకులు విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ వారోత్స వాలను విజయవంతం చేయాలన్నారు.

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: ఈనెల 14 నుండి 20 వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి బాల తిమ్మారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయంలో విద్యార్థులకు గ్రంథాలయ ఆవశ్యకతపై వ్యాసరచన, క్రీడలు, క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పోటీలను విద్యార్థులు పాల్గొని బహుమతులు గెలుపొందాలన్నారు. 14వ తేదీ బాలల దినోత్సవ సందర్భంగా గ్రంథాలయ వార్షికోత్సవంలో ప్రారంభం 15 పుస్తక ప్రదర్శన పదారున ప్రముఖులు, స్వాతంత్ర పోరాటం సమరయోధులపై ప్రముఖ వ్యక్తులతో ప్రసంగం 17న స్వాతంత్ర సమరయోధుల ప్రసంగాలు 18న గ్రంథాలయం ఆవశ్యకతపై విద్యార్థులకు పోటీలు, క్రీడలు 19న మహిళల దినోత్సవం 20న జాతీయ గ్రంథాలయ ముగింపు వేడుకలు మొదలుకున్నవి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ శాఖ అధికారిని నూలక స్రవంతి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రంథాలయ శాఖ అధికారిణి నూలక స్రవంతి మాట్లాడుతూ ఈనెల 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించు కొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాల ఉద్యమ నాయకుల స్మరణ, 17న కవుల సమ్మేళనం, 18న విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 19న మహిళా దినోత్సవ ని పురస్కరించుకొని ఆటల పోటీలు నిర్వ హిస్తున్నట్లు ఆమె తెలిపారు. 20న ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయినట్లు ఆమె తెలిపారు. విజ్ఞాన బండాగారాలైన గ్రంథాలయా లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

విశాలాంధ్ర - సి.బెళగల్: నేటి నుండి ఈ నెల 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి వెంకట రమణ తెలిపారు. ఈ గ్రంథాలయ వారోత్సవాల ఉద్దేశం, గ్రంథాలయ ఆవశ్యకత, గ్రంథాలయ అభివృద్ధికి ప్రజల సహకారం కోరుట, సంపూర్ణ అక్షరాస్యతను ప్రజలకు తెలియజేయుట, గ్రంథాలయాల్లో సభ్యత్వ పెంచుట తదితర వాటిపై ఉద్దేశాలను సాధించే దిశగా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 14న జాతీయ గ్రంథాలయ వారోత్సవ వేడుకలు ప్రారంభం, బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు ఎన్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య తదితరులను స్మరించుట, స్వాతంత్ర పోరాటం, జాతీయ స్వాతంత్ర సమరయోధులపై ప్రముఖ వ్యక్తుల ప్రసంగాలు, 17న మన రాష్ట్రంలోని స్వాతంత్ర పోరాటంపై ప్రముఖులు, స్థానిక స్వాతంత్ర సమరయోధుల ప్రసంగాలు, 18న గ్రంథాలయాల ఆవశ్యకతపై విద్యార్థుల మధ్య వివిధ పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన, క్రీడల, క్విజ్ పోటీలు, 19న మహిళా దినోత్సవం, 20న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు ఉంటుందని తెలిపారు.

యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడు

విశాలాంధ్ర - పాములపాడు: మేళ్లయిన వ్యవసాయ పద్ధ తులు పాటిస్తే అధిక దిగుబ డులు వస్తాయని మండల వ్యవసాయ ఏఈఓ మద్దిలేటి తెలిపారు. బుధవారం లింగాల, పాములపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల్లో మొక్కజొన్న, వేరుశనగ, మినుము పంటలపై రైతులకు మేలైన యాజమాన్యం పద్ధతులు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాయత్రి, సునీత, రెండు గ్రామాలు రైతులు పాల్గొనడం అయినది పాల్గొన్నారు.

మహానందిలో ప్రముకుల పూజలు

విశాలాంధ్ర - మహానంది: పుణ్యక్షేత్రంలో ప్రముకులు పూజలు నిర్వహించారు.బుధవారం నూతనంగా పదవిభాధ్యతలు చేపట్టిన డిఎస్పి శ్రీనివాసరెడ్డి, అనంతపురం జిల్లా పంచాయితీ అధికారి నాగరాజు నాయుడులు స్వామివార్ల దర్శనానికి వచ్చారు. శ్రీకామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కందువాకప్పి స్వామివార్ల ప్రసాదాలను అందజేశారు. వారి వెంట మహానంది ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ నాగ సంజీవరావు, తదితరులు ఉన్నారు.

మండలంలోని సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - కౌతాళం: మండల కేంద్రమైన కౌతాళంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అమరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలు, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామాలలో ఉన్న సమస్యలను సర్వసభ్య సమావేశంలో సభ దృష్టికి తెస్తే వాడి పరిష్కరించడానికి సాధ్యపడుతుందని అన్నారు. ముఖ్యంగా సర్వసభ్య సమావేశంలో కొంతమేర మార్పులు అవసరమని సూచించారు గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను సమావేశంలో చర్చిస్తే వాటికి పరిష్కారం దొరుకుతుందని అన్నారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన నివేదికలను చదివి వినిపించారు. మొదటగా మండల విద్యాశాఖ అధికారిణి శోభారాణి మాట్లాడుతూ మండలంలో 59 ప్రభుత్వ పాఠశాలలో 14 ప్రైవేట్ పాఠశాలలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు వస్తే 17804 మంది విద్యార్థులు విద్యలభ్యసిస్తున్నారు. 230 మంది ఉపాధ్యాయులు ఉండాల్సిన చోటా116 మంది ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని అంటారు. ఏఈ నాగమల్లయ్య మాట్లాడుతూ తాగునీటి సమస్య లేకుండా చేశామని అన్నారు. మండలంలో ఆర్ అండ్ బీ రోడ్లు మరమ్మత్తు చేపట్టినట్లు ఏఈ సాయి సురేష్ తెలిపారు. ప్రజలు వలస వెళ్లకుండా ఉపాధి పనులు కల్పిస్తామని ఎంపీపీ అమరేష్ బుజ్జి స్వామి ఆప్షన్ నెంబర్ మాకు షాప్ అన్నారు. మండల తాసిల్దార్ మల్లికార్జున స్వామి, ఎంపీడీవో సుబ్బరాజు, ఆయా శాఖల అధికారులు, కార్యదర్శులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మంగారి జయంత్యోత్సవాలు

విశాలాంధ్ర - బనగానపల్లె : కాలజ్ఞాన తత్వవేత్త విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 416వ జయంతి ఉత్సవాలు బనగానపల్లె పట్టణంలోని శ్రీ బ్రహ్మంగారి ప్రథమ పీఠం నేలమఠంలో, బ్రహ్మంగారి విరచిత కాలజ్ఞాన ప్రతులున్న శ్రీ గరిమిరెడ్డి అచ్చమాంబ దేవస్థానంలో, కాలజ్ఞానం రాసిన గవులున్న రవ్వలకొండ క్షేత్రంలో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. బ్రహ్మంగారి ఆలయాల్లో ఉదయం నుంచే స్వామివారికి ద్వారాపూజ, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, జన్మదిన విశేష పూజలు చేశారు. సాయంత్రం స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు. బ్రహ్మంగారి 416 వ జయంతి సందర్భంగా నంద్యాల రహదారిలోని జుర్రేరు వద్దున ఉన్న శ్రీ బ్రహ్మం గారి ప్రథమపీఠం నేలమఠంలో ఆలయ అనువంశిక అర్చకుడు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో శ్రీ గోవిందమాంబాసమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కల్యాణోత్సవం కనుల పండువుగా జరిగింది. ఈ కల్యాణోత్సవం తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.